రేపు నరకాసురవధ

కరీమాబాద్, అక్టోబర్ 28: ఉర్సుగుట్ట మైదానంలో ఈ నెల 30న నరకాసురవధ నిర్వహించనున్నట్లు ఆ కమిటీ కన్వీనర్ మరుపల్ల రవి తెలిపారు. సోమవారం కరీమాబాద్‌లోని బీరన్నస్వామి ఆలయంలో కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి 58 అడుగుల భారీ నరకాసుర ప్రతిమ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామలరావు, కోశాధికారి కనుకుంట్ల రవి, సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్లు దూడ కొము రెల్లి, కుండె రాజు, గౌడ రాము పాల్గొన్నారు.

హెల్త్ సబ్‌సెంటర్ తనిఖీ

చెన్నారావుపేట, అక్టోబర్ 28: మండలంలోని అమీనాబాద్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్ సోమవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పాతముగ్దంపురంలో వైద్య శిబిరం నిర్వహించగా మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి సరోజ, సీహెచ్ఓ భద్రయ్య, సూపర్‌వైజర్ ప్రేమలత, యమునా, ఏఎన్ఎం పుష్పలీల పాల్గొన్నారు.

జాతీయ బీసీ సంఘం పట్టణ కన్వీనర్‌గా రవి

నర్సంపేట, అక్టోబర్ 28: జాతీయ బీసీ సంఘం పట్టణ కన్వీనర్‌గా గండు రవిని నియమించారు. ఈ మేరకు జాతీయ బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యాంయాదవ్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ సోల్తిసారయ్యగౌడ్ నియామక పత్రాన్ని అందించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్, వరంగల్ జిల్లాప్రధాన కార్యదర్శి సోల్తి రవికుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేశం పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు

నర్సంపేట, అక్టోబర్ 28: మద్యం తాగి వాహనం నడిపినందుకు కోర్టు ఒకరికి జైలు, జరిమానా విధించింది. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా మిసి సురేష్ మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుపడ్డాడు. కోర్టులో హాజరుపరచగా సెకండ్ క్లాస్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కొత్త లక్ష్మీనారాయణ మూడు రోజుల జైలు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

డైట్ క్యాంటీన్ తనిఖీ

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 28: వరంగల్ ఎంజీఎం దవాఖానలోని డైట్ క్యాంటీన్‌ను ఆహార పరిరక్షణ అధికారి కృష్ణమూర్తి, ఎంజీఎం సూపరింటెండెంట్ మురళితో కలిసి తనిఖీ చేశారు. నిల్వ ఉన్న ముడిపదార్థాల నమూనాలను సేకరించి పరీక్షల కోసం రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించారు. కేఎంసీ బాయ్స్, గర్ల్స్ యూజీ, పీజీ స్టూడెంట్ మేనేజడ్ మెస్‌లను కూడా తనిఖీ చేశారు. తాగునీటి రిఫ్రిజిరేటర్, వంట గదులను తనిఖీ చేశారు. అవి అపరిశుభ్రంగా లేకపోవడంతో నిర్వాహకులకు మెమోలు జారీ చేశారు.

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

కలెక్టర్ డాక్టర్ సత్యశారద

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, అక్టోబర్ 28: ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్ కార్యక్రమానికి 109 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ప్రధానంగా రెవెన్యూశాఖకు 50, స్త్రీ, శిశు సంక్షేమశాఖ 7 దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కువ సంఖ్యలో పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్స్‌సెల్ దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఎల్‌డీఎం రాజు, డీఏవో అనురాధ, డీసీవో నీరజ, డీవైవో సత్యవాణి, బీసీ వెల్ఫేర్‌శాఖ అధికారి పుష్పలత, మెప్మా పడీడీ రేణుక, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య పాల్గొన్నారు. గ్రీవెన్స్ సెల్‌కు వచ్చే వారి కోసం కలెక్టర్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. వయోవృద్ధుల సంక్షేమసంస్థ ప్రతినిధులకు గుర్తింపు కార్డులను అందజేశారు. దరఖాస్తులు రాయడం రానివారు హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

వయోవృద్ధుల చట్టంపై అవగాహన ఉండాలి

వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టంపై జిల్లా అధికారులు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సత్యశారద అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ చట్టంపై సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ యువత వృద్ధులకు బాసటగా నిలవాలన్నారు. హెల్ప్ ఏజ్ ఇండి సంస్థ స్టేట్ కోఆర్డినేటర్ శ్యాంకుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ సమస్య వస్తే సెల్ నంబర్ 9963716618కు సమాచారం ఇవ్వాలన్నారు. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి పాల్గొన్నారు.

వినతుల పరిష్కారంలో జాప్యం తగదు

గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్: బల్దియా గ్రీవెన్స్‌ను పరిష్కరించడంలో జాప్యం తగదని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అన్నారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కాశీబుగ్గ మాధురీనగర్ రోడ్ నంబర్-3లో రోడ్డు, డ్రెయినేజీలు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు విన్నవించారు. 3వ డివిజన్ ఆరెపల్లిలో బీరన్న ఆలయానికి చెందిన భూమిని ఆక్రమించి కొమ్ము సురేందర్, మహేందర్ ఇంటిని నిర్మిస్తున్నారని కురుమ కులస్తులు ఫిర్యాదు చేశారు. 13వ డివిజన్ దేశాయిపేట నజరత్‌పురాలో సీసీ రోడ్డు, డ్రెయినేజీలు నిర్మించాలని స్థానికులు వినతిపత్రం అందజేశారు. పోతన బైపాస్ రోడ్డులోని కిరోసిన్ డీలర్స్ అసోసియేషన్‌కు చెందిన స్థలంలో అక్రమ నిర్మాణం చేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని సభ్యులు ఫిర్యాదు చేశారు. గ్రీవెన్స్‌లో 77 వినతులు వచ్చాయి. అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, రాజయ్య, సీఎంహెచ్‌వో రాజిరెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్, ఇన్‌చార్జి సీపీ రవీంద్ర రాధేకర్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హెచ్‌వో రమేశ్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి పాల్గొన్నారు. కాగా, పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్లియర్ చేయడంలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ అన్నారు. టీపీఎస్‌లతో సమీక్షలో ఆమె మాట్లాడుతూ టీపీఎస్‌లు తమ పరిధిలోని వార్డు అధికారులను సమన్వయం చేసుకొని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలించాలన్నారు. గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ఈ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయి పోటీలకు కాట్రపల్లి వాసి ఎంపిక

సంగెం, అక్టోబర్ 28: మండలంలోని కాట్రపల్లి గ్రామ యువకుడు ఎర్ర భూపాల్ అంతర్జాతీయ కెనో ఫెడరేషన్ డ్రాగన్ బోటు ప్రపంచ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 30 నుంచి నవంబర్ 4వ తేదీ వరకు పిలిప్పైన్స్‌లోని ప్రిన్సెస్ సిటీలో ఈ పోటీలు జరగనున్నాయి. ప్రపంచ పోటీలకు ఎంపికైన భూపాల్‌ను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనరెడ్డి, సాట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సోని బాలాదేవి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కాట్రపల్లికి చెందిన ఎర్ర భూపాల్ హైదరాబాద్‌లో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ వాటర్ స్పోర్ట్స్ అకాడమిలో కోచ్‌గా మూడేళ్లుగా పనిచేస్తున్నారు. ప్రపంచ పోటీలకు ఎంపికైన భూపాల్‌ను గ్రామస్తులు అభినందించారు.

భూపాల్‌ను అభినందిస్తున్న సాట్స్ ఎండీ సోనిబాలాదేవి

విద్యుత్ షాక్‌తో మృతి

రాకేశ్ (ఫైల్)

కాశీబుగ్గ, అక్టోబర్ 28: విద్యుత్ షాక్‌తో ఓ యువకుడు మృతిచెందిన ఘటన సోమవారం జరిగింది. నగరంలోని 14వ డివిజన్ సుందరయ్యనగర్‌కు చెందిన పాండవుల రాకేశ్ (23) ఎలక్ట్రీషన్‌గా పనిచేస్తున్నాడు. పోచమ్మ మైదాన్‌లోని జకోటియా కాంప్లెక్స్ సమీపంలోని ఓ బిల్డింగ్‌లో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడటంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ఎంజీఎం దవాఖానకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

రంగలీల మైదానంలో దసరా ఉత్సవ కమిటీ నిరసన

కరీమాబాద్, అక్టోబర్ 28: ఉర్సు రంగలీల మైదానంలో దసరా ఉత్సవాలకు సంబంధించి గోడలపై రాతలను నరకాసురవధ కమిటీ చెరిపేసిందంటూ సోమవారం ఆ మైదానంలో దసరా ఉత్సవ కమిటీ సభ్యులు నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ వందల ఏళ్లుగా ఉత్సవాలు నిర్వహించడంతోపాటు స్థల వివాదంలో కేసులు సైతం ఎదుర్కొన్నట్లు తెలిపారు. గోడలపై రాతలు చెరిపేసిన విషయంపై న్యాయపోరాటం చేస్తామన్నారు.

అయాన్ పోలీస్ అకాడమీలో అభ్యర్థుల ఆందోళన

ఖిలావరంగల్, అక్టోబర్ 28: మామునూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని బొల్లికుంట క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న అయాన్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు సోమవారం ఆందోళన చేపట్టారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండు రోజుల క్రితం అకాడమీలో పనిచేసే మహిళా అకౌంటెంట్‌తో నిర్వాహకుడు అన్వర్ మధ్య వాగ్వాదం జరిగి, ఆమెపై అన్వర్ దాడి చేయగా అవమానంతో స్వగ్రామమైన నల్గొండలో ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలిసింది. దీంతో ఈ పోలీస్ అకాడమి నిర్వాహకులు కార్యాలయానికి తాళాలు వేసి వెళ్లిపోయారు. అందులో శిక్షణ పొందుతున్న సుమారు 200 మందికి ఆహారం, నీళ్లు ఇచ్చేందుకు ఎవరూ లేకపోవడంతో ఆందోళన చేశారు. ఆమెపై దాడి చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ఒడిషా ఉప ముఖ్యమంత్రిని కలిసిన రవీందర్‌రెడ్డి

కాశీబుగ్గ, అక్టోబర్ 28: ఒడిషా ఉప ముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్‌ను తెలంగాణ కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి సోమవారం కలిశారు. ఒడిషా రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ అగ్రికల్చర్ ఫార్మల్ ఎంపవర్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సోమవారం భువనేశ్వరిలోని కృషి భవన్ ఆడిటోరియంలో పత్తి పంట సాగు పెంపుదల, కొనుగోళ్లు క్రమబద్ధీకరణ, కాటన్ టెక్నాలజీ పరిశ్రమల అభివృద్ధి కొరకు ఒక్క రోజు వర్క్‌షాపు నిర్వహించారు. అక్కడి ఉప ముఖ్యమంత్రిని రవీందర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

కేన్సర్‌పై అవగాహన సదస్సు

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 28: నగరంలోని కాకతీయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సోమవారం కేన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ అనిల్‌బాబు మాట్లాడుతూ సరైన సమయంలో గుర్తిస్తే కేన్సర్‌ను నివారించవచ్చని అన్నారు. విద్యార్థులు నాటక ప్రదర్శన రూపంలో జాగ్రత్తలను వివరించారు. హాస్పిటల్ ఆర్ఎంఓ దీపక్‌రెడ్డి, సర్జికల్ అంకాలజీ డాక్టర్ రోహిత్, నర్సింగ్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సునీత, లెక్చరర్స్ అనురాధ, సుకన్య పాల్గొన్నారు.

గోవిందరాజస్వామి ఆలయంలో శ్రమదానం

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 28: గిర్మాజీపేట గోవిందరాజస్వామి ఆలయ పరిసరాలను శ్రమదానంతో శుభ్రం చేశారు. సోమవారం స్థానిక కార్పొరేటర్ సీహెచ్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రమదానం చేసి ఆలయ ఆవరణ నుంచి కొండ పైనున్న ఆలయానికి రోడ్డు మార్గం ఏర్పాటు చేయనున్న ప్రాంతంలో పెరిగిన మొక్కలు, రాళ్లను తొలగించారు. త్వరలో నిర్మించే రోడ్డుకు డీపీఆర్ పనుల సర్వే కోసం శ్రమదానం చేసినట్లు తెలిపారు.

24కిలోల గంజాయి పట్టివేత

నల్లబెల్లి, అక్టోబర్ 28: కారులో తరలిస్తున్న గంజాయిని పోలీసులు సోమవారం పట్టుకున్నారు. సీఐ సాయిరమణ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సై ప్రశాంత్‌బాబు పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా రుద్రగూడెం సమీపంలో ఎన్‌హెచ్-365పై అనుమానాస్పదంగా వెళ్తున్న కారును ఆపే ప్రయత్నం చేయగా డ్రైవర్ ఆపి పరారయ్యాడు. కారు డిక్కీ తెరిచి చూడగా 24కిలోల గంజాయి ఉండటంతో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కారులో కూర్చున్న వ్యక్తిని ఒడిషాకు చెందిన మనతోష్‌దేగా గుర్తించినట్లు పేర్కొన్నారు. పరారైన డ్రైవర్ గురించి ఆరాతీయగా పేరు శ్యామలదేవ్ అని తేలింది.

క్రీడలతో ఆత్మవిశ్వాసం

పోచమ్మమైదాన్, అక్టోబర్ 28: క్రీడలతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కైలాస్ యాదవ్ అన్నారు. ప్రపంచ జూడో దినోత్సవం సందర్భంగా పోచమ్మమైదాన్‌లోని కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ భవనంలో జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలన్నారు. జూడో క్రీడల్లో జాతీయ స్థాయి పతకాలు సాధించిన క్రీడాకారులను శాలువాలు, మెమోంటోలు, నగదు అవార్డులతో సత్కరించారు. రాష్ట్ర జూడో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు దుపాకి సంతోష్‌కుమార్, పొడల రామయ్య, కమలాకర్, కుమార్, జూడో కోచ్‌లు నాగరాజు, సీహెచ్ రాము, సాయిరాం యాదవ్, ఎన్.కుమార్, రాజు, లింగమూర్తి, తుమ్మల భాస్కర్, శ్యాం, ధర్షిత్ నాయక్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

చెన్నారావుపేట/పర్వతగిరి, అక్టోబర్ 28: ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీపీయూఎస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు వెంకటరమణ, బాలాజీరావు డిమాండ్ చేశారు. ఈమేరకు టీపీయూఎస్ నాయకులు సోమవారం తహసీల్దార్ ఫణికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రశాఖ పిలుపు మేరకు ధర్మాగ్రహ దీక్షలో నిరసన చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా నాలుగు డీఏలను విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. ఎంపీడీఓ శ్రీవాణికి ధర్మాగ్రహ కరపత్రం, పోస్టర్లను అందజేశారు. సతీష్, రమణయ్య, రామకృష్ణ పాల్గొన్నారు. కాగా పర్వతగిరి తహసీల్దార్‌కు టీపీయూఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల సతీష్‌కుమార్, మండల అధ్యక్షుడు ఆనంద్ మోహన్, మండల ప్రధాన కార్యదర్శి జూలపల్లి విజయ భాస్కర్‌రావు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ఖిలావరంగల్, అక్టోబర్ 28: రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ, కార్యదర్శి శంకరయ్య డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానకాలం, యాసంగి పంటలకు రైతు భరోసా త్వరగా విడుదల చేయాల, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని, భూమి హక్కుల చట్టం త్వరగా రూపొందించాలని, దొడ్డురకం వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్లుగా రైతాంగానికి ఇచ్చిన హామీలన్నీ సకాలంలో నెరవేర్చాలన్నారు. రాష్ట్ర నాయకురాలు వజ్రాల అరుణ, జిల్లా సంఘం అధ్యక్షుడు సాయిలు, పాషా, శోభ, హసీనా, రాజారాం పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో నష్టాలపై అవగాహన కల్పించాలి

మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై విద్యార్థులకు పీపీటీ ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ సత్యశారద అన్నారు. సోమవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో నార్కోటిక్ శాఖ ఆధ్వర్యంలో గంజాయి నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి రవాణాపై నిఘా పెంచాలన్నారు. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, నార్కోటిక్ డీఎస్పీ సైదులు, నర్సంపేట, వర్ధన్నపేట ఏసీపీలు కిరణ్‌కుమార్, నర్సయ్య, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఏవో అనురాధ, ఎక్సైజ్‌శాఖ అధికారి మురళీధర్ పాల్గొన్నారు. కాగా, ఇసుక సమస్యలపై కలెక్టర్ సత్యశారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు.

మాదిగలను విస్మరిస్తున్న రాష్ట్రప్రభుత్వం

వర్ధన్నపేట, అక్టోబర్ 28: సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మాదిగలను విస్మరిస్తున్నారని మాదిగ సంఘాల జేఏసీ నాయకుడు తుమ్మల రవీందర్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కోర్టు ఎస్సీ వర్గీకరణకు తీర్పు ఇచ్చిందని, కానీ మాల సామాజికవర్గ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతున్నదని అన్నారు. నవంబర్ 4న నిర్వహించే మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, సంఘాల నాయకులు జన్ను నర్సయ్య, వల్లం దాసు కుమార్, మారపెల్లి ఎల్లయ్య, కొండేటి శ్రీనివాస్, మల్లెపాక చంద్రమౌళి, అమరేందర్, వేణు, బాబు, కాంత్రికుమార్ పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినికి ఆర్థికసాయం

నర్సంపేట, అక్టోబర్ 28: నర్సంపేటలో నిరుపేద కల్లెపెల్లి ప్రణయదీప్ మాదిగ కుమార్తె కరుణదీప్ ఎంబీబీఎస్‌లో చేరేందుకు ఏటా ఫీజు చెల్లించేందుకు మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. ఈమేరకు సోమవారం ఫస్టియర్ ఫీజుగా రూ.49వేల చెక్కును చైర్మన్ డాక్టర్ అర్షనపెల్లి మోహన్‌రావు అందించారు. కరుణదీప సూర్యపేట మెడికల్ కళాశాలలో కన్వీనర్ కోటాలో సీటు వచ్చిందని తెలిపారు. 2024 నీట్‌లో 720 మార్కులకు 526 వచ్చాయని వివరించారు. అర్షనపెల్లి వినోద, కల్లెపెల్లి ప్రణయదీప్ మాదిగ పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుకురావాలి

రక్తదాత రాజశేఖర్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న డీసీపీ రవీందర్

నర్సంపేట, అక్టోబర్ 28: రక్తదానం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని డీసీపీ రవీందర్ అన్నారు. సోమవారం నర్సంపేటలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో నర్సంపేట డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రక్తదానంలో యువత ముందుండాలన్నారు. నర్సంపేటకు చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాజశేఖర్ 26సార్లు రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. ఏసీపీ కిరణ్‌కుమార్, పట్టణ సీఐలు రమణమూర్తి, చంద్రమోహన్, సాయిరాం, ఎస్సైలు రవికుమార్, అరుణ్ గౌడ్, మహేందర్, రాజేశ్, వెంకటేశ్వర్లు, రఘుపతి పాల్గొన్నారు.

కిడ్నీల నొప్పి భరించలేక ఆత్మహత్య

బాలు (ఫైల్)

సంగెం, అక్టోబర్ 28 : పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో సోమవారం జరిగింది. ఎస్సై ఎల్ నరేష్, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎల్గూర్‌స్టేషన్ చిలుకమ్మ తండాకు చెందిన గుగులోత్ బాలు(53) ఐదేండ్లుగా రెండు కిడ్నీలు పాడై డయాలసిస్ చేయించుకుంటున్నాడు. అయినప్పటికీ కిడ్నీల నొప్పి తగ్గకపోవటంతో మనస్తాపం చెంది ఈనెల 27న రాత్రి ఇంట్లో పురుగులమందు తాగాడు. నోట్లో నుంచి నురగలు చూసిన కుటుంబ సభ్యులు 108లో ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మాజీ డిప్యూటీ మేయర్‌కు ఘన నివాళి

నివాళులు అర్పిస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే నరేందర్

గిర్మాజీపేట, అక్టోబర్ 28: ఇటీవల మరణించిన మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్ దశదినకర్మ సందర్భంగా సోమవారం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పెరుకవాడలోని రవీందర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. నగరానికి వచ్చిన వినోద్‌కుమార్‌ను మాజీ ఎమ్మెల్యే నరేందర్ తన ఇంటికి ఆహ్వానించి బొకేతో స్వాగతించారు. 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమికి రమేశ్‌బాబు, మోడెం ప్రవీణ్, మణెక్క పాల్గొన్నారు.

ఆలయాలను స్థానికులకు అప్పగించాలి

కాశీబుగ్గ, అక్టోబర్ 28: కాశీబుగ్గ ప్రాంతంలో ప్రసిద్ధ శ్రీకాశీవిశ్వేశ్వర, రంగనాథస్వామి ఆలయాలను స్థానికులకు అప్పగించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఎండోమెంట్ ఉపకమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆలయాలను దాతల సహకారంతో అభివృద్ధి చేశారని, ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం సరికాదన్నారు. సముద్రాల పరమేశ్వర్, ఎరుకల రఘునారెడ్డి, పైర్థి ఆనంద్, కోమాకుల నాగరాజు, కట్టర్ సతీష్, సిద్దోజు శ్రీనివాస్, ప్రకాశ్, రజినీష్, ప్రభాకర చారి, రాజు, కందుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **RAMA DEVI D** (Old Name), W/O. **PASHIKANTI RAVINDER**, R/O. H.No. 16-04-1392, Under Bridge Road, Shivanagar, Warangal. I have changed my name as **PASHIKANTI RAMYA**(New Name).
NTW-446

WANTED

jobs Apply Now!

★**హైదరాబాద్ & తెలంగాణ** జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎల్క్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
WGL-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

సివిల్ ఆస్పత్రిని నెక్కొండకు తరలించాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నెక్కొండ, అక్టోబర్ 28: నర్సంపేట సివిల్ ఆస్పత్రిని నెక్కొండకు తరలించాలని స్థానిక బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేశ్, మాజీ జడ్పీటీసీ లావుడ్య సరోజ హరికిషన్‌నాయక్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ